RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 18 పేజీలు: 04 బుధవారం 02 జులై 2025

## పాదయాత్ర చేస్తా..



## జగన్ సంచలన ప్రకటన

మన సాక్షి గొంతుక డెస్క్వైఎస్ జగన్ సంచలన ప్రకటన చేశారు. రాబోయే ఎన్నికల ముందు తాను పాదయాత్ర చేస్తానని ప్రకటించారు. వైసీపీ యువ నేతలతో సమావేశంలో వైఎస్ జగన్ ఈ ప్రకటన చేశారు.ఆర్గనైజేషన్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో ఎంప్యానల్ కావాలని చెప్పారు. ఈ రోజు ఉన్న సోషల్ మీడియా యుగంలో ఫోన్ అనేది గన్ లాంటిది అని..జగన్ చెప్పారు. ఆర్గనైజేషన్ పరంగానూ భాగస్వామ్యం కావాలని జగన్ సూచించారు. మీరు పార్టీ కోసం సోషల్ మీడియాలో చురుగ్గా ఉంటే, నా రాబోయే పాదయాత్రలో నేను మీ పేర్లను ప్రస్తావిస్తాను. మీతో మాట్లాడతాను" అని వైఎస్ జగన్ అన్నారు. కాగా 2019 ఎన్నికలకు ముందు 'ప్రజా సంకల్ప యాత్ర' చేపట్టారు.



## 14న కొత్త రేషన్ కార్డులు పంపిణీ


మన సాక్షి గొంతుక డెస్క్ కొత్త రేషన్ కార్డుల పంపిణీపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ నెల 14న సీఎం రేవంత్ తుంగతుర్తిలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్నిప్రారంభించనున్నారు.మొత్తం 2 లక్షలకు పైగా లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులుఅందజేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఇప్పటికే అర్హత పొందిన దరఖాస్తుదారుల జాబితా సిద్ధమైంది. రేషన్ కార్డు కోసం నిరీక్షిస్తున్న కుటుంబాలకు ఊరట కలగనుంది.



## కరిగిపోయిన రూ.50 కోట్ల విలువైన పంచదార

మన సాక్షి గొంతుక డెస్క్ హర్యానా రాష్ట్రంలో రాత్రి కురిసిన భారీ వర్షాలకు సుమారు రూ.50 నుండి రూ.60 కోట్ల విలువైన పంచదార కరిగిపోయిందని అధికారులు తెలిపారు.మొత్తం నిల్వలో సుమారు 40 శాతం నష్టం వాటిల్లింది.

## రైల్వే అన్ని సేవలకూ రైల్ వన్ ఒకటే యాప్..




## నిరుద్యోగ భృతిపై సీఎం ప్రకటన



మన సాక్షి గొంతుక డెస్క్ తూర్పుగోదావరి జిల్లా ప్రజావేదికలో నిరుద్యోగ భృతిపై సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. నిరుద్యోగ భృతికి త్వరలోనే శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు.2024 ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి పథకం అమలు చేస్తామని ప్రకటించింది. అధికారంలోకి రాగానే నిరుద్యోగ యువతకు నెలకు 3 వేల రూపాయలు ఇస్తామంది. చదువు పూర్తయి ఉద్యోగం లేని వారికి నిరుద్యోగ భృతి ఇచ్చే అవకాశం ఉంది. ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాల్లో 3వేలు చొప్పున జమ చేయనుంది సర్కార్.

## నేతన్నలకు సర్కార్ భారీ గుడ్ న్యూస్




మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ప్రభుత్వం నేతన్నలకు భారీ గుడ్ న్యూస్ తెలిపింది. చేనేత కార్మికులకు సంబంధించిన రూ.33 కోట్ల చేనేత రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య (టెక్స్టైల్) శాఖ 2025-26 బడ్జెట్‌లో భాగంగా చేనేత కార్మికులకు ఋణమాఫీ చేసేందుకు రూ.33 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ నిధులు"చేనేత కార్మికులకు రుణమాఫీ పథకం" కింద విడుదల చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు హ్యాండ్లూమ్స్ మరియు అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్స్ కమిషనర్‌కు ఆర్థికశాఖ ఆదేశాలు జారీ చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఋణమాఫీలు చేసినందుకు నేతన్నలు, చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## కస్టడీ మరణం' క్షమించరానిది




మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడులో సంచలనం రేపిన అజిత్ కుమార్ (29) అనే సెక్యూరిటీ గార్డు కస్టడీ మరణంపై ఆ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ కు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది. పోలీసుల చర్య క్షమించరానిదని పేర్కొన్న ముఖ్యమంత్రి స్టాలిన్ .. దర్యాప్తులో ఎటువంటి సందేహాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే సీబీఐకి అప్పగించాలని ఆదేశించినట్లు వెల్లడించారు.కేసుకు సంబంధించి తొలుత ఆరుగురు పోలీసులను సస్పెండ్ చేశాం. ఆ తర్వాత హత్య కేసులో ఐదుగురు అరెస్టు అయ్యారు. జిల్లా ఎస్పీని పక్కనపెట్టాం. డీఎస్పీపై సస్పెన్షన్ వేటు వేశాం" అని సీఎం పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో స్వయంగా మాట్లాడానని, ఈ కేసును నిజాయతీగా, పారదర్శకంగా విచారణ జరిపించి న్యాయం చేస్తాననే హామీ ఇచ్చినట్లు చెప్పారు.



## గురుకులాల్లో 'ఫోన్‌మిత్ర'

మన సాక్షి గొంతుక డెస్క్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో కొత్తగా ఫోన్‌మిత్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇక విద్యార్థులు ఇంటిపై బెంగపెట్టుకోకుండా తమ తల్లిదండ్రులతో మాట్లాడవచ్చు.గురుకులంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లవచ్చు. ఈ ప్రక్రియ ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే అమలయ్యే విధంగా సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ చర్యలు చేపట్టింది.



## తెలంగాణకు శాపంగా మారిన బీఆర్ఎస్ నిర్ణయాలు

మన సాక్షి గొంతుక డెస్క్కేసీఆర్, హరీష్ రావుల దగ్గరే తొమ్మిదిన్నరేళ్ల పాటు నీటి పారుదల శాఖ ఉంది.. వాళ్ళ మీద పెట్టిన నమ్మకం వమ్ము చేశారు.. వాళ్ళు తీసుకున్న నిర్ణయాలు తెలంగాణకి గుది బండలాగా మారింది.. నికర జలాల మీద కేటాయింపుల్లో స్పష్టత ఉందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.గోదావరిని పూర్తిగా వాడుదామంటే నీళ్ల కేటాయింపు సమస్య, నిధుల సమస్య వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# మధుప్రియ నోట గాజర్ల రవి అన్న పాట....



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 1 హైదరాబాద్ తన చక్కటి గొంతుతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న గాన గాంధర్వని మధుప్రియ గొంతుతో అమరుడైన వెలిశాల ముద్దుబిడ్డ గాజర్ల రవి అన్న పాటతో సాగిన ప్రతి చరణం విన్నటువంటి ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అమ్మ ఓ వెలిశాల తో మొదలై రణశాల పోరుషాలగా సాగిన ఈ విప్లవ గీతం వెలిశాల గ్రామ ప్రజలను కాకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక చక్కటి విప్లవ గీతం గా మిగులుతుందని విప్లవ విశ్లేషకుల భావన.



# స్వామివారికి ఘనంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, జూలై 01, (మనసాక్షి గొంతుక): చిలుపూరు గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారికి అష్టదళ పాద పద్మారాధన పూజ బంగారు పద్మాలతో మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు కిరణ్మయి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ పట్టణాలు, గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మంత్ర ముగ్ధులయ్యారు. ఈకార్యక్రమంలో ఈవో లక్ష్మీ ప్రసన్న, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, సిబ్బంది, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం కూన శ్రీశైలంగౌడ్

మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసంలో భాగంగా పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్దే ద్యేయంగా ముందుకెళ్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తానని తెలిపారు..ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు పాల్గొన్నారు.

# ప్రజాల సంక్షేమమే ప్రధాన లక్ష్యం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్: మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళా అధ్యక్షురాలిగా మైలారం పద్మ

## నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్




మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ఎమ్మెల్యే నివాస లోకుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మహిళ విభాగ అధ్యక్షురాలిగా శ్రీమతి మైలారం పద్మ నాయీ గారు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రజా నాయకుడు



కె.పి.వివేకానంద్ గారి చేతుల మీదుగా ఆమెకు నియామక పత్రం అందజేయబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి సంఘం అభివృద్ధికి మరియు తోటి మహిళల సాధికారత కోసం కృషి చేసి సంఘంలో మరియు సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయీ, ప్రధాన కార్యదర్శి వి.ఎస్.ఆర్. వెంకట్ నాయీ నేతృత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ జె.రవీందర్ నాయీ, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయీ, కోటి నాయీ, షాపూర్ నగర్ నరేష్ నాయీ, నరేందర్ నాయీ, సిహెచ్. వెంకటేష్ నాయీ మరియుదుండిగల్ మండలంలోని బోరంపేట నుండి మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయీ, బోరంపేట శ్రీను నాయీ, స్వామి నాయీ, కార్తీక్ నాయీ, పోచంపల్లి సతీష్ నాయీ, మల్లంపేట్ చింటూ నాయీ, శివకుమార్ నాయీ, దత్తాత్రేయ, మురళి నాయీ సహా సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు నా సమస్యలే నియోజకవర్గ సమగ్ర అభివృద్దే నా ప్రధమ కర్తవ్యం - ఎమ్మెల్యే కె.పి. వివేకానంద.



మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకోవడం, వెంటనే పరిష్కారం అందించడం లక్ష్యంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గారు ప్రతీరోజు ఉదయం తన నివాసంలో ప్రజలకు అందుబాటులో వుంటూ వారితో మిఖా ముఖా-ముఖి కార్యక్రమం నిర్వహిస్తాకుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పాల్గొని డ్రైనేజ్, రోడ్లు, మంచినీటి సరఫరా, విద్యుత్ సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, ప్రభుత్వ పథకాలకు సంబంధించిన సమస్యలు ఎమ్మెల్యే కు వివరించారు. ప్రతీ ఒక్కరి సమస్య పరిష్కరిస్తా ఎమ్మెల్యే , సంబంధిత శాఖ అధికారులను టెలిఫోన్ ద్వారా సంప్రదించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలు నా సమస్యలే. ప్రతి ఒక్కరు నన్ను నమ్మి వచ్చిన నమ్మకం విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం నా బాధ్యత. నేను ప్రజల పక్షాన నిలబడతా ప్రజలకోసం పని చేస్తా నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను ఎప్పటికప్పుడు సమస్యల శాశ్వత పరిష్కారాల కోసం కృషి చేస్తాను." భరోసా ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన రమా ముదిరాజ్..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 1 హైదరాబాద్ ముషీరాబాద్ నియోజకవర్గంలో ముషీరాబాద్ డివిజన్ లో బీద వాళ్లకు డబల్ బెడ్ రూమ్ పింఛన్ల విషయంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షురాలు రమా ముదిరాజ్ హైదరాబాద్ కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ప్రజా పాలన కార్యక్రమంలో కలెక్టర్ కి రమాదేవికి వారంలో సమస్యకు పరిష్కార దిశగా కృషి చేస్తమని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమా పాటు. నాయకురాలు హైదరాబాద్ నుంచి పోటీ చేసిన శ్రీమతి కే మాధవి లత కూడా మరియు సుజాత లక్ష్మి మహిళలు పాల్గొన్నారు.

# బీసీ సంఘం చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడిగా బండమీది వెంకటయ్య



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన బండమీది వెంకటయ్య బీసీ సంఘం చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సభ్యుడు, సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా మంగళవారం నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బండమీది వెంకటయ్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆర్.కృష్ణయ్యను బండమీది వెంకటయ్య శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గౌంఢ్ర సత్యం, శ్రీనివాస్ ఉన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకొని నెరవేర్చాలి: ఎమ్మెల్యే

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల కింద 31 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,"రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైంది. ఎన్నికల సమయంలో ప్రజల చేతుల్లో తులం బంగారం చూపించిన కాంగ్రెస్ నాయకులు %-% ఇప్పుడు ఆ హామీ ఏమయ్యిందో చెప్పాలి. ఆనాటి ముఖ్యమంత్రి మేనమామ లాంఛనంగా లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు లక్ష రూపాయి చెక్కుతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలి. నిబంధనల పేరుతో సామాన్య ప్రజల కలలు చెదగకూడదు," అని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు సురసాని సురేందర్ రెడ్డి,గంగాపురం లక్ష్మినర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మన్నె జయేందర్ ముదిరాజ్,సీనియర్ నాయకుడు కాకి దశరథ ముదిరాజ్,ఎంపీటీసీ ఫోరమ్ మాజీ అధ్యక్షుడు సురసాని రాజశేఖర్ రెడ్డి,ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షుడు లచ్య నాయక్,నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి,డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్,సురసాని శేఖర్ రెడ్డి,మాజీ సర్పంచులు రామకృష్ణ రెడ్డి,శ్రీనివాస్,గోపాల్ రెడ్డి,నరేందర్ గౌడ్,చంద్రశేఖర్,భూపాల్ రెడ్డి,జంగయ్య,మస్కు బాబు,సదానంద్ గౌడ్,మాజీ ఎంపీటీసీలు ఇందిరా దేవేందర్,సురేష్, రాములు,మాజీ డైరెక్టర్లు ప్రకాష్ రెడ్డి,దేవీలాల్ నాయక్,పారిజాతం,యూత్ వింగ్ ,ఎస్సీ సెల్,సోషల్ మీడియా,మైనారిటీ,కార్మిక,స్పోర్ట్స్ విభాగం అధ్యక్షులు తాళ్ల కార్తీక్,సామయ్య,దీక్షిత్ రెడ్డి,మహ్మద్ ఆలీ,నవీన్ కుమార్,వెంకటేష్ పార్టీ నాయకులు సురసాని సుదర్శన్ రెడ్డి,శంకరి తిరుపతయ్య,తేజ నాయక్,అంజయ్య,వెంకటేష్ గౌడ్ ,నర్సింహా,రామకృష,ఉదయ్,హనుమంత్ రెడ్డి,కృష్ణ రెడ్డి,అశోక్,అరుణ్,గణేష్ గౌడ్,వినోద్ నాయక్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
బుధవారం 02 జులై 2025

# ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేదం బక్కని రవి మాదిగ



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మాణిక్యమ్మగూడ గ్రామంలో...జులై 7 న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా చేయాలి.కులాలుగా చైతన్యం కావాలి - సమూహంగా ఏకం కావాలి.ఎమ్మార్పీఎస్ ఉద్యమం అట్టడుగు వర్గాలకు కేంద్రబిందువు. జాతిని నడిపించాం.. గెలిపించాం ఇగ సమాజాన్ని నడిపిద్దాం.. రాజకీయ చైతన్యాన్ని నింపుతూ అన్ని వర్గాల హక్కుల కోసం ఉద్యమిద్దాం.ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగఈ దేశ కుల వ్యవస్థలో అణగారిపోయిన కులాలన్ని ఏ కులానికి ఆ కులం సామాజిక చైతన్యమై అంతిమంగా మహాజన సమూహంగా అన్ని కులాలు ఏకం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ అన్నారుమహేశ్వరం మండల పరిధిలోని మాణిక్యమ్మగూడ గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, మాజీ అధ్యక్షుడు జంగన్న మాదిగ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఎమ్మార్పీఎస్,మాణిక్యమ్మగూడ గ్రామ కమిటీ. గ్రామ అధ్యక్షులు: జెన్నపల్లి శ్రీకాంత్ ఉపాధ్యక్షులు:- వద్దేమోను ప్రవీణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి:వద్దేమోను అనిల్ మాదిగ అధికార ప్రతినిధి: జెన్నేపల్లి ప్రవీణ్ మాదిగ కార్యదర్శి:- మధు ప్రశాంత్ మాదిగ,ప్రచార కార్యదర్శి: జెన్నపల్లి మణికంఠ మాదిగఎమ్మెస్ ఎఫ్ గ్రామ కమిటీఅధ్యక్షులు :- జెన్నపల్లి ప్రశాంత్ మాదిగ,ఉపాధ్యక్షులు:- ఎర్ర రవికాంత్ మాదిగ,అధికార ప్రతినిధి: మధు కళ్యాణ్ ఎంఎస్పి గ్రామ కమిటీఅధ్యక్షులు:- జెన్నపల్లి యాదయ్య మాదిగ ఉపాధ్యక్షులు: మేటి కుమార్ మాదిగ మరియు అనుబంధ విభాగాల కమిటీలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జెన్నపల్లి జంగయ్య మాదిగ, వద్దేమోను దావీద్ మాదిగ, జెన్నపల్లి రాజు మాదిగ, వద్దేమోను ప్రదీప్ మాదిగ, వద్దేమోను ప్రవీణ్ మాదిగ, జెన్నపల్లి మహేందర్ మాదిగ, జుట్టు యాదయ్య మాదిగ , జెన్నపల్లి శ్రీధర్ మాదిగ, జెన్నపల్లి కృష్ణ మాదిగ, జెన్నపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో భాగంగా విస్తృతంగా వాహనాలు తనిఖీలు

### రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధిగద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్న రూరల్ ఎస్ఐ సిహెచ్ శ్రీకాంత్ అండ్ సిబ్బంది జోగులాంబ గద్వాల జిల్లా:నేరాల నియంత్రణలో భాగంగా గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహనాలు తనిఖీ చేస్తున్నారు గద్వాల రూల్ ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్ మరియు వారి సిబ్బంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తో పాటు నేరాల నియంత్రణలో భాగంగా వాహనాలు ను విస్తృతంగా తనిఖీలు చేస్తున్నామని రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తెలిపారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంపుతున్నామని సాయంత్రం వేళల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. వాహనాల తనిఖీలలో భాగంగా రూరల్ ఎస్సై సిహెచ్ శ్రీకాంత్ తో పాటు %ూూ×% వెంకటేశ్వర్ రెడ్డి వారి సిబ్బంది ఉన్నారు.



## పోలీస్ అధికారులను సన్మానించిన ఎస్ సి ఎస్ టీ విజిలెన్స్ మనిటరింగ్ సభ్యులు....

ఖిల్లా ఘనపూర్ మండల్ జులై 01(మనసాక్షి గొంతు క):నూతనంగా ఎన్నికైన వనపర్తి ఎస్సీ ఎస్ టీ మానిటరింగ్ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, ద్వార పోగు వెంకటేష్, వెంకట్ గౌడ్, మాదారి భోజరాజు జి వెంకటేష్ చిన్నమ్మ తా మస్అందరు కలిసి డి ఎస్ పి వెంకటేశ్వరరావ్ టౌన్ ఎస్ ఐ హరిప్రసాద్ రూరల్ ఎస్ ఐ జలంధర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది



## ఎల్.హెచ్.పి.ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:ఎల్.హెచ్.పి.ఎస్ లంబాడ హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.హెచ్.పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అజ్మీర స్వామి నాయక్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,జిల్లా మరియు మండల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## సాంస్కృతిక శాఖ సలహాదారులుగా దరువు అంజన్న,ఒగ్గురవి నియామకం

### ౨ జనగామ కవులు కళాకారుల హర్షం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సలహా సభ్యులుగా ఉస్మానియా ఉద్యమ కెరటం,గాయకులు దరువు అంజన్నను,జనగామ జిల్లా కళాకారులు ఒగ్గు రవిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక హర్షం వ్యక్తం చేసింది.మలిదశ తెలంగాణ ఉద్యమంలో గాయకుడిగా అనేక వేదికలపై పాటలు పాడి ప్రజల్ని ఉద్యమం వైపు మల్లించిన గొప్ప కళాకారుడు దరువు అంజన్న అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి సాంస్కృతిక శాఖలో సలహాదారులుగా నియమించడం అంజన్నను సముచితంగా గౌరవించడమే అని అన్నారు.అలాగే జనగామ ప్రాంతానికి చెందిన ఒగ్గు రవి ని సలహాదారుగా నియమించడం పట్ల కూడా హర్షం వ్యక్తం చేశారు.ఇరువురికి హర్షం వ్యక్తం చేసిన వారిలో జి.వై.గిరి ఫౌండేషన్ జి.కృష్ణ,అభినందన కల్చరల్ సోసైటీ అయిలా సోమనర్సింహచారి,కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి,శ్రీశ్రీ కళావేదిక లగిశెట్టి ప్రభాకర్,జె.ఎస్.కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో చిలుమోజు సాయికిరణ్,గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్,వర్కింగ్ కమిటీ సభ్యులు పొట్టబత్తిని భాస్కర్,డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,తెలంగాణ కళాకారుల వేదిక గొలుసుల ఎల్లయ్య, కడారి శ్రీను,అంబాల శ్రీనివాస్ గౌడ్,కవయిత్రులు కొక్కొండ జగదీశ్వరి,బుదారపు లావణ్య,కొట్టె శ్రీలత,మచ్చ రేష్మ,దిగోజు శ్రీలక్ష్మీ తదితరులు ఉన్నారు.

## మచ్చ లేని ఉద్యోగిగా పదవీ విరమణ చేయడం అభినందనీయం

### ౨ టిఐ త్రి గా పదవీ విరమణ చేసిన ముస్త్యాల ముత్తయ్య

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ/దేవరుప్పుల:ప్రభుత్వ ఉద్యోగంలో పని చేసి మచ్చ లేని ఉద్యోగిగా పదవీ విరమణ చేయడం విశేషమని అలాంటి వారి కోవకు చెందిన వారు జనగామ ఆర్టిసి డిపో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ త్రి ముస్త్యాల ముత్తయ్య అభినందనీయుడని పలువురు వక్తలు





కొనియాడారు.జూన్ 30 న పదవీ విరమణ చేసిన ముస్త్యాల ముత్తయ్య మరో నలుగురు ఉద్యోగుల అభినందన సభ డిపో ఆవరణలో మేనేజర్ స్వాతి అధ్యక్షతన జరుగగా మరుసటి రోజు జూలై 1 న ముత్తయ్య జన్మస్థలం కోలుకొండ లో గ్రామ ప్రముఖులు డా.పాము నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముత్తయ్య ను సన్మానించారు.కోలుకొండ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు ముస్త్యాల మల్లమ్మ - సోమయ్య దంపతులకు జన్మించిన ముత్తయ్య కోలుకొండ జనగామ లో విద్యాభ్యాసం పూర్తి చేసారు.1987 లో జనగామ డిపోలో కండక్టర్ గా ఉద్యోగ ప్రస్థానం మొదలై ఇదే డిపోలో టి ఐ త్రి గా పదవీ విరమణ చేశారు.డిపో మేనేజర్ స్వాతి మాట్లాడుతూ ముత్తయ్య తో పాటు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు కండక్టర్ రామేశ్వర చారి,ఏ డీసీ- టి. బి.ఎస్ రెడ్డి,ఎంసి - మురళీ క్రిష్ణ, డ్రైవర్ టి.వి.ఎన్.రెడ్డి ల ప్రతిభా పాటవాలను అభినందిస్తు ప్రసంగించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి జి.శ్రీనివాసు ఉద్యోగులను శాలువాలతో సత్కరించి అభినందించారు.బంధు మిత్రులు అనేక మంది పాల్గొని ఘనంగా సన్మానించారు.ముత్తయ్య కుమారుడు సంతోష్ రూపొందించిన పాటను కళాకారుడు గట్టగల్ల సంజీవ గానం చేశారు.

## మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు.





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్డాక్టర్స్ డే సందర్భంగా మధిర సేవా సమితి ఆధ్వర్యంలో మధిర ప్రజా వైద్యశాల డాక్టర్లు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, వాసిరెడ్డి సతీష్ మరియు శ్రీదేవికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు మాట్లాడుతూ మధిరలో 1968 జూన్ 27న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం నేతృత్వంలో ప్రముఖ వైద్యులు డా యలమంచిలి రాధాకృష్ణమూర్తిచే ప్రారంభించిన ప్రజా వైద్యశాల నేటి వరకు నిర్విరామంగా,నిరాఘటంగా ప్రజలకు వైద్య సేవలు అందించారని కొనియాడారు.పేదలకు ఉచిత వైద్యం అందించడంలో డాక్టర్ రామనాథం గారు ఎప్పుడు ముందుండేవారిని తెలిపారు. అదే వరవడిని ఆయన కుమారుడు కోడలు డాక్టర్ సతీష్ శ్రీదేవి కొనసాగించి నేడు అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు మాట్లాడుతూ 57 సంవత్సరాల క్రితం ప్రారంభించిన ప్రజా వైద్యశాలను మధిర పరిసర ప్రాంత ప్రజలు బాగా ఆదరించారని తెలిపారు. అంతే కాకుండా ఇప్పటికీ వైద్యశాల ద్వారా అత్యుత్తమంగా వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇదే వృత్తిని తమ వారసులు కూడా కొనసాగించే అత్యుత్తమ వైద్య సేవలు అందించటం గర్వకారణంగా ఉందన్నారు.ఈ సందర్భంగా మధిర సేవా సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతుల ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి మువ్వా రామకృష్ణ,కుంచంకృష్ణారావు,చల్లాసత్యనారాయణ,వందనపుశ్రీనివాసరావు,షేక్ జహంగీర్, వేముల నవీన్ కుమార్,వట్టే సైదులు,బాహటం శ్రీనివాసరాజు, జల్లా రాధాకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.





## "త్వరలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు"

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో హిందూ సంస్థల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ప్రముఖ ఆధ్యాత్మిక వక్త,గో సేవ విభాగం తెలంగాణ ప్రాంత ప్రశిక్షణ ప్రముఖ్ డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.భవిష్యత్ తరాలైన యువ విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి,పర్యావరణ పరిరక్షణ,వ్యవసాయం,పశు సంరక్షణ,పోషణలపై అవగాహన కల్పిస్తూ స్వచ్ఛమైన వాతావరణం, నాణ్యమైన జీవన ప్రమాణాలతో భవిష్యత్తు వైపు అడుగులు వేసేందుకు మార్గనిర్దేశన చేసేందుకు వచ్చే సెప్టెంబర్ నెలలో పర్యావరణ పరిరక్షణ అవగాహన పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ పరీక్షలలో యావత్ విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొనాలని,పాఠశాలలు,కళాశాలల వారీగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతలు ఆపై నగర స్థాయి, రాష్ట్ర స్థాయి వరకు విశేష గుర్తింపు, బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి మోహనకృష్ణ భార్గవ,సహ కార్యదర్శి చిలువేరు హర్షవర్ధన్,గో సేవ జనగామ దమ్మన్నగారి మాధవరెడ్డి, ముక్క స్వామి, చిక్కుడు నగేష్,సత్యం,అంచూరి రమేష్,యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు,భజరంగ్ దల్ నగర కన్వీనర్ యామంకి రాఖేష్ తదితరులు పాల్గొన్నారు..

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# బిజెపి తెలంగాణ రాష్ట్ర రామచందర్ రావు నీ సన్మానించిన శ్రీరాముల యాదవ్

## బిజెపి తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు ని.. ఘనంగా సత్కరించిన శ్రీరాములు అందెల





మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)తెలంగాణ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణం 2025లో భాగంగా రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లోని వేదా కన్వెన్షన్ హాల్లో తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడి ప్రకటన మహోత్సవంలో కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రివర్యులు, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల పరిశీలకురాలు శోభా కరంద్లాజే, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి , బండి సంజయ్, జాతీయ ఓబీసీ మోర్చా నాయకులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటెల రాజేందర్ , డీకే అరుణమ్మ , తెలంగాణ సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, తెలంగాణ బిజెపి ఇన్చార్జి అభయ్ పటేల్ జి, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మరియు రాష్ట్ర నాయకులు కార్యకర్తలు అభిమానుల అభిమానులు అందరి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావుని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా అధికారికంగా ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నూతన అధ్యక్షులు ఎన్. రామచందర్ రావుని ఘనంగా సత్కరించారు.




# శంకర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వద్ద 100 రోజుల ప్రణాళిక కార్యక్రమం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నివాసులతో సమస్యలపై అధికారులు చర్చించారు. 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం తడిచెత్త, పొడిచెత్త వేరు చేయుట మొదలగు విషయాలపై ప్రజలకు మున్సిపల్ కమిషనర్ యోగేష్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. సీఐ శ్రీనివాస్ గౌడ్ మాదకద్రవ్యాల నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రామకృష్ణ, ఎస్సైలు, మేనేజర్ అంజన్ కుమార్, వార్డు ఆఫీసర్లు, పోలీసు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




# సిపిఐ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధిఎర్రవల్లి, ఇటిక్యాలా మండలాల మహాసభలల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పాల్గొనడం జరిగింది.ఇటిక్యాల మండల కార్యదర్శి సాతర్లాషన్న గారి అధ్యక్షతన నిర్వహించిన ఇటిక్యాల మహాసభను నిర్వహించి ఇటిక్యాల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎర్రవల్లి మండల సిపిఐ నూతన కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది ఇటిక్యాల మండల కార్యదర్శిగా సాతర్ల ఆశన్న గారిని. ఎర్రవల్లి మండల కార్యదర్శిగా బి. శివ ను కార్యదర్శులు ఎన్నుకోవడం జరిగింది. సహాయ కార్యదర్శిలను కార్యవర్గ సభ్యులను కమిటీ సభ్యులను కూడా ఆయా గ్రామాల నాయకులను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా జులై 23న జరిగే జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ మహాసభలను విజయవంతం చేయాలని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని కామ్రేడ్ ఎల్కూరు రంగన్న పిలుపునిచ్చారు

# తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా రాంచందర్ రావు ఆకుల శ్రీ వాణి నుండి అభినందనలు.



మనసాక్షి గొంతుక ప్రతినిది,మహేశ్వరం(చిక్కిరి. శ్రీకాంత్)తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఎన్నికైన న్యాయవాది ఎన్.రాంచందర్ రావుకి హృదయపూర్వక అభినందనలు!భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అంకితమై, నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేస్తూ ప్రజల మద్దతు సాధించిన ఎన్.రాంచందర్ రావు కి ఈ పదవి దక్కడం అత్యంత గర్వకారణం.ఈ సందర్భంగా పార్టీ కోసం నిస్వార్థంగా సేవలందిస్తున్న సరూర్నగర్ కార్పొరేటర్ శ్రీమతి ఆకుల వాణి ని ప్రత్యేకంగా అభినందించాలి.ఆమె కృషి, క్రమశిక్షణ, ప్రజలతో నిత్యం ఉండి సమస్యల పరిష్కారానికి అంకితమైన విధానం %-% బీజేపీ వృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోంది.ఈ నాయకత్వంలో రాబోయే 2028 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని మా విశ్వాసం.శుభాకాంక్షలతో ఆకుల శ్రీ వాణి కార్పొరేటర్ %-% సరూర్నగర్ డివిజన్భారతీయ జనతా పార్టీ.

# కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజలు అస్తవ్యస్తం

## మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనా అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్కాంగ్రెస్ ప్రజాపాలనలో రాష్ట్ర ప్రజలందరూ అస్తవ్యస్తమయ్యారని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో కోటి అనంతరాములు నివాసములో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలలో ఏ ఒక్క గ్యారెంటీ కూడా సక్రమంగా అమలు చేయడం లేదని, రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ప్రజలందరూ కాంగ్రెస్ గ్యారంటీల గురించి ప్రశ్నించి, వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యతిరేకతే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీల పరిస్థితి దారుణంగా ఉందని, సర్పంచ్ పదవి కాలం పూర్తయ్యి 19 నెలల అవుతున్నాయని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లకు కనీసం డిజిల్ కొట్టే పరిస్థితి కనపడుతుందని, గ్రామ పంచాయతీ ట్రాక్టర్లు సర్పంచుల ఆస్తి కాదని,అది రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకి ఇచ్చిన ఆస్తి అన్నారు. కెసిఆర్ పాలనలో విద్యకు పెద్దపీట వేసి గురుకులాల అభివృద్ధికి ఎంతో కృషి చేసిన ఘనత నాటి ప్రభుత్వానిదన్నారు. కానీ నేటి గురుకులాల పరిస్థితి విద్యార్థుల ఆత్మహత్య చేసుకునే పరిస్థితిలకు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మనకు అన్ని తెలుసని అందుకే మనం అన్ని విధాలుగా వైఫల్యం చెందారన్నారు. రైతు భీమా రైతులకు సకాలంలో చెల్లించకుండా అరకురగా చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. దీంతో పాటు మండల పరిధిలో న్యూలక్ష్మీపురం, గంధసిరి, ముదిగొండ, పెద్దమండవ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఆయన పరామర్శించారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన నాలబాల కిరణ్ ని,గంధసిరి గ్రామానికి చెందిన రాజుల వెంకటేశ్వర్లు,చవట చంటి, శివంగుల వెంకటేశ్వర్లు, రౌతు వీరమ్మ, పెద్దమండ గ్రామానికి చెందిన కనగాల వెంకటేశ్వర్లు, ముదిగొండ గ్రామానికి చెందిన పొన్నం రవిలను కుటుంబాలందరినీ పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, కార్యదర్శి గడ్డం వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పోట్ల ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు తోట ధర్మారావు, సీనియర్ నాయకులు కోటి అనంత రాములు, ధనియాకుల వీరస్వామి, బత్తుల వెంకటరావు, సామినేని నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, గురుమూర్తి, ఖాజా. పచ్చ సీతారామయ్య, కోడా బాబు, నాలాబాల కిరణ్, పాల్వంచ ధర్మ నాయుడు, రమేష్, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసమునకు తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకట రెడ్డి - గంగాభవాని వెళ్లి వారిని పరామర్శించి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# వైద్యం నేర్పిన గురువు

## డా రామబ్రహ్మంకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన రమేష్

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్మైలవరం పట్టణంలో ప్రముఖ ప్రజా వైద్యశాల వైద్యులు డాక్టర్ రామబ్రహ్మంకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన గ్రామీణ వైద్యులు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ ,ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాకు వైద్యం నేర్పిన మా గురు సమానులు డాక్టర్ రామబ్రహ్మంను డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువుతో సత్కరించటం ఎంతో ఆనందంగా ఉందని వారు అన్నారు.ఈయొక్క కార్యక్రమంలో మలాది ప్రమీల, రమేష్, కార్తీక్ ,సతీష్ ,హరిపా అరుణ కుమారు ,తదితరులు పాల్గొన్నారు.

# టింగిరికారి ఇబ్రహీం మరణం పార్టీకి తీరని లోటు మాజీ మంత్రి

## ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్ర బీఆర్ఎస్ పార్టీ నాయకుడు టీంగిరికారి.నరేందర్ తండ్రి టీంగిరికారి ఇబ్రహీం మరణ వార్త స్థానిక నాయకులతో తెలుసుకున్న సబితమ్మ మహేశ్వరం గ్రామం చేరుకుని ఇబ్రహీం చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి తో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చెంద్రయ్య ముదిరాజ్, స్వర్ణగంటి ఆనందం, మునగపాటి నవీన్, కర్నాటి మనోహర్, నిమ్మగూడెం సుధీర్, కాడమోని ప్రభాకర్, బాలయ్య,మిద్దింటి యాదగిరి, ఆకుల వీరిబాబు, సున్నం కృష్ణ, మహేష్ తదితరులు ఉన్నారు..

# భగవంతుని దయతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని చేస్తా

ప్రజాసేవ సాగిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందాలి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్.





మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్ .నియోజకవర్గంలోని 125వ డివిజన్ ఉషోదయ కాలనీ ఫేస్-2 అధ్యక్షుడు పీరా రెడ్డి 130వ డివిజన్ సుభాష్ నగర్ మాజీ వార్డు సభ్యులు ఆడప శేషు సూరారం కాలనీకి చెందిన నారాయణ తమ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, ప్రజానాయకుడు, బిఆర్ఎస్ పార్టీ కె.పి.వివేకానంద్ నివాస కార్యాలయంలో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవను ధ్యేయంగా పెట్టుకుని భగవంతుని ఆశీర్వాదంతో ప్రజల మద్దతుతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి , సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ గారు, సమ్మయ్య యాదవ్, చిన్న చౌదరి, తారా సింగ్, శివ నాయక్, గౌస్, రంగా, సింగర్ శీను తదితరులు పాల్గొన్నారు..

# సద్దలోని పల్లి గ్రామ పొగాకు రైతులకు న్యాయం చేయండి.




మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి కంపెనీ యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్,జోగులాంబ గద్వాల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మి నారాయణ కి వినతి పత్రం,జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులకు శ్రీ పొగాకు కంపెనీ ఎంప్లాయిస్ వారు నవంబర్ నెల 2024లో చివరలో ముకేనా భారత్ సురేందర్ వీరు మా గ్రామానికి వచ్చి మేము పెద్ద పొగాకు బాగా దిగుబడి వస్తుందని అని చెప్పి ప్రతి పొగాకు బెలూన్లను చేస్తాం అలాగే నలుక పొగాకు కూడా కొంటాం అని చెప్పడం జరిగింది. ఈ పొగాకు మన ఏరియాలో లేదు అని రైతులు అడగగా మేము తిరుపతి నుంచి తెస్తాము అని చెప్పి ఒక ఎకరానికి ఒక మూట లేదా రెండు మూటలు 7000 రూపాయలు వసూలు చేయడం జరిగింది. మరియు ఒక పొగాకు బెలూన్లను, 18000 మరియు 19000 రేటు కొనుగోలు చేస్తాం ఇంకా కూడా ధర పెరుగుతుంది అని చెప్పడం జరిగింది. మా గ్రామంలో కొన్ని పొగాకు బెలూన్లను, అవి గత రెండు నెలల నుంచి కంపెనీ వారు కొనుక్కోవడం లేదు రైతులు ఆందోళన చెందుతున్నారు. నోట్: భారత్ మొబైల్ నెంబర్ : 799 7678 118, నువ్వు కన్నా మొబైల్ నెంబర్: 9676 7462 75, సురేందర్ మొబైల్ నెంబర్: 6281 2094 72, జితేందర్ జిపిఐ 9 6 5 2 5 6 5 7 9, రవి జిపిఎల్ 9866307819. తమ విధేయులు సద్దలోని పల్లి గ్రామ రైతులు పొగాకు కంపల్సరీ కొనుగోలు చేయాల్సిందే అని డిమాండ్ చేశారు. నేడు జోగులాంబ గద్వాల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ లక్ష్మీనారాయణకి పొగాకు యజమానులపై అలాగే కంపెనీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సద్దలోనిపల్లి గ్రామ పొగాకు రైతులు కోరారు.

# బిఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం... తెలంగాణను నిలబెడతాం



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేన చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పూలపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ....మీడియా బ్లేమ్ గేమ్, జర్నలిజం ముసుగులో బ్రోకరిజంతెలంగాణ ఆత్మ గౌరవాన్నే సవాల్ చేసేలా విషపు రాతలుఆంధ్రా పత్రికలు, టీవీల టార్గెట్ బీఆర్ఎస్ కేసీఆర్ ఫ్యామిలీ ఎల్లో మీడియా గేమ్ షోకు రేవంత్ ,చంద్రబాబులే స్పాన్సర్స్ తెలంగాణ విధ్వంసానిక రేవంత్ రెడ్డి, చంద్రబాబుల జాయింట్ ఆపరేషన్ పచ్చ మీడియా ,బీజేపీలు కూడా తెలంగాణ వ్యతిరేక కుట్రలో భాగస్వాములేరాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేకనే కేటీఆర్ పై దుష్ప్రచారంకేటీఆర్ ప్రతిష్టను దెబ్బ తీసేలా ఆంధ్రోళ్ల పేపర్లు, టీవీల్లో పచ్చి అబద్ధాలుఅన్నం పెడుతున్న పురిటి గడ్డకే సున్నం పెడుతున్న కాంగ్రెస్ రాక్షస సంతతి తెలంగాణకు భస్మాసుర హస్తం, ఆంధ్రాకు అభయ హస్తం బీఆర్ఎస్ ఉద్యమశక్తిని చూపెడతాం, తెలంగాణను నిలబెడతాంకేసీఆర్ ఫ్యామిలీ, బీఆర్ఎస్ పార్టీ జోలికొస్తే తరిమికొడతం అన్నారు

# సంక్షేమ సంఘాల సమిష్టి కృషితోనే కాలనీ అభివృద్ధి సాధ్యం



మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయంలో, 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో ఇటీవల ఏర్పాటైన పాండు బస్తీ సంక్షేమ సంఘం సభ్యులు, కార్పొరేటర్ సురేష్ రెడ్డి నేతృత్వంలో, బీఆర్ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ కార్యక్రమంలో నూతన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఉప్పర మీన్ కుమార్, ఉపాధ్యక్షులు శ్రీపతి సతీష్ కుమార్, కమ్మిలి నాగరాజు, ప్రధాన కార్యదర్శులు తమ్మిశెట్టి వరలక్ష్మి, మనుపడి సుకన్య, శ్రీశైలం యాదవ్, మహేష్, పాలేకర్ సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్లు బేతల రవీందర్, ఎం.డి. షాకీర్, తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు..

# పంచాయతీరాజ్ సబ్ డివిజన్ డి ఈ ఈ సయ్యద్ హమ్మద్ అబ్బాస్ పదవి విరమణ


-డివిజన్లో సయ్యద్ అభివృద్ధికి ఎనలేని కృషి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి




మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల, అబ్దుల్లాపూర్ మెట్టు పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ డి ఈ ఈ సయ్యద్ అహ్మద్ అబ్బాస్ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొని, వారిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సయ్యద్ అహ్మద్ అబ్బాస్ ఇబ్రహీంపట్నం డివిజన్లో గత 11 సంవత్సరాల నుంచి వారి సేవలు అందించారని, వారి హయంలో డివిజన్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి, అబివృద్ధికి ఎనలేని కృషి చేసి, ఈ ప్రాంత ప్రజల, ప్రజాప్రతినిధుల మన్ననలు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి, ప్రేమాకర్ రెడ్డి, గుండమోని జయమ్మ మల్లేష్, చీమల జంగయ్య యాదవ్, రమాకాంత్ రెడ్డి, వీరేశం గౌడ్, కావలి శ్రీనివాస్, పేర్క మూర్తి, పల్లాటి జయానంద్, శ్రీనివాస్ గౌడ్, మొతిరాం నాయక్, శ్రీనివాస్ నాయక్, శ్రీధర్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్లు జెనిగే వెంకటేష్, పంది రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుపుల రాజు, కారింగ్ జంగయ్య, ఎం ఆర్ ఆర్ ప్రెసిడెంట్ మంథని శివ యాదవ్. బురుగు ఐలయ్య, గుడ్డిమల్ల చంద్రయ్య, చీమల శంకర్ యాదవ్. ఎన్నిదుల సురేష్ . చెరుకు నరసింహా, బత్తుల రవీందర్, ఎండి అష్రఫ్, ఆమంచ జగన్, వివిధ శాఖల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ సీఎంఆర్ఎఫ్ పథకం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సీఎంఆర్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్



మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి గాజుల రామారం 125 డివిజన్ చెందిన తాళ్లపల్లి అక్షయ125 2 లక్షలు సుభాష్ నగర్ 130 డివిజన్ సుజిత్ కుమార్ కు2 లక్షలు చెక్కులను అందజేయడం జరిగింది ఆర్థికంగా వెనుకబడ్డ నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు అత్యవసర వైద్య పరిస్థితుల్లో అప్పులు చేసి చికిత్స చేయించుకోవాల్సిన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, నిరుపేద కుటుంబాల బాధితులకు ప్రభుత్వం తరపున సీ.ఎం.ఆర్.ఎఫ్ పథకం ద్వారా అందుతున్న ఆర్థిక చేయూత ఎంతో అండగా వుంటుందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, ఉద్యమకారుడు కస్తూరి బాలరాజు, అడ్వకేట్ కమలాకర్, గుబ్బాల లక్ష్మీనారాయణ, ఇస్మాయిల్, ప్రభాకర్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే పేదల సొంతింటి కల నెరవేరుతుందని గుర్తు చేశారు. మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే పేదలకు పక్కా ఇల్లు మంజూరు అయ్యాయి. ఒక్కో ఇంటికి 5 లక్షలు చెల్లించనున్నట్లు ఆయన అన్నారు.

# డెమో ద్వారా రైతులకు విత్తన శుద్ధిని వివరించిన వ్యవసాయ సంచాలకులు



చింతకాని మండలం నాగులవంచ రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర పాల్గొని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులకు నానో యూరియా వాడకం మరియు దాని వలన కలుగు లాభాలు వివరించడం జరిగింది. అలాగే వరి పంటలో విత్తన శుద్ధి చేయడం వలన కలుగు లాభాలను వివరించడం జరిగింది. డెమో ద్వారా రైతులకు విత్తనశుద్ధిని ప్రాక్టికల్గా చేపించడం జరిగింది మరియు ఆయిల్ ఫామ్ పంట గురించి దాని వల్ల కలుగు లాభాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస, వ్యవసాయ విస్తరణ అధికారులు కళ్యాణి కార్తీక్,అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,ఏటుకూరి రవి ,ఆలస్యం బసవయ్య,ఎల్లంపల్లి సతీష్, నన్నకఅప్పారావు,అంబటి లచ్చయ్య ,ఆలస్యం శ్రీనివాసరావు, అప్పారావు ,నెల్లూరి రమేష్,ఎల్లంపల్లి చిన్నప్పారావు,తన్నీరు రామకృష్ణ,అంబటి శ్రీను, కోలేటి పెద్దబ్రహ్మం,క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# జెల్ పల్లి మున్సిపల్ కార్మికులకు ఘనంగా సన్మానం




మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో... మున్సిపల్ కార్మికులుగా గత 20 ఏళ్లుగా సేవలందించిన జల్ పల్లి గ్రామానికి చెందిన యంజాల పోచమ్మ.జామ నరసమ్మ. వై అమృత. మంద పెంటయ్య.. వీళ్ళందరికీ వయసు 60 ఏళ్ళు పూర్తి కావడంతో జల్ పల్లి గ్రామం మరాఠా భవన్ లో మున్సిపల్ సూపర్వైజర్ బి కుమార్ శానిటైజర్ ఆఫీసర్ శ్రీను ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు.వై జయమ్మ.ఏ అరుణమ్మ. జామా భూదేవి. వై అండాలు. ఎం పద్మ.వై లలిత. సంధ్య.వై సమంత.జి యాదమ్మ. వై హేమలత. బి సురేష్. జామ బాలకృష్ణ.గణేష్.వై కుమార్.రవి,వై శివకుమార్ మరియు వార్డు ఆఫీసర్ పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# జులై 9న దేశా వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి

## -జులై 9న స్కూల్లో వంట బందుసిఐటియు నాయకులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు, మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని జులై 9న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని, పాఠశాలలో వంట చేయడం బంద్ అని సిఐటియు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన రాష్ట్ర అధ్యక్షులు యెలమోని స్వప్న మాట్లాడుతూ..మధ్యాహ్న భోజన కార్మికులు 25 సంవత్సరాలుగా ఈ పథకంలో పనిచేస్తున్నప్పటికీ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్, ఇఎస్ఐ వంటి సౌకర్యాలు భద్రత బెనిఫిట్ వంటివి ప్రభుత్వము కల్పించడం లేదు. వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు 10 వేల రూపాయలు వేతనం ఇస్తానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా సమస్యలను నెరవేర్చడం లేదు. మధ్యాహ్న భోజన పథకాన్ని స్వచ్ఛంద సంస్థలులకు అక్షయపాత్రకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కలిసి మా పథకాన్ని నీరు కరుస్తున్నారు. మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో కార్మికులంతా ఏకం చేసి పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు, జూలై 9 జరిగే దేశా వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొనాలి స్కూల్లో వంట బందు పెట్టి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని, తదనంతరం ఇబ్రహీంపట్నం ఎంఈఓ హిర్య నాయక్ కు సమ్మె నోటీసు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశా ,మండల కన్వీనర్ సిహెచ్ బుగ్గరాములు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు జి బాలామణి, భవన నిర్మాణ రంగం నాయకులు వి సంతోష్ కుమార్, మధ్యాహ్న భోజన కార్మికులు సుక్కమ్మ, ప్రేమలత, రాధ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ స్వామి తండా రహదారిపనులు పూర్తి చేయాలి

## ం సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్



మన సాక్షి గొంతుక న్యూస్/రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరి గ్రామపంచాయతీ పరిధిలో గల గోపాల్ స్వామి తండాకు వెళ్లే రహదారి నిర్మాణం కేవలం కంకర పరచిన స్థాయిలోనే ఆగిపోవడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్ నాయక్,మండల అధ్యక్షుడు బానోత్ విజయ్ కుమార్ నేతృత్వంలో తండా ప్రజలతో కలిసి రహదారిని పరిశీలించారు. గోవర్ధనగిరి నేషనల్ హైవే నుండి గోపాల స్వామి తండాకు సుమారు మూడు కిలోమీటర్ల పొడవున అన్న రోడ్డు కు కంకర పరచి అసంపూర్తిగా నిలిపివేశారు. సంవత్సరం క్రితము మొదలుపెట్టిన బీటీ రోడ్డు పనులు కంకర పరచి మధ్యలో వదిలేయడం తో ప్రజలు రాకపోక లకు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు అనేకసార్లు ఎదురవుతున్న సమస్యల గురించి గిరిజన శాఖ సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటికే వరకు పనులు ప్రారంభించలేదు. రోడ్డు పనులు మధ్యలో వదిలేసి ప్రజలతో వాహనదారులతో చెలగాటమాడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసే అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు. రహదారి పనుల చేయడం కోసం సంబంధిత అధికారులను నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రజా ప్రతినిధుల చొరవ తీసుకొని నిర్లక్ష్యంగా ఉండే అధికారులకు సూచనలు ఇచ్చి పనులు పూర్తి చేయించాలన్నారు. గిరిజన తండాలో కనెక్టివిటీ రోడ్డు మెరుగుపడితే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు బానోత్ రూప్ సింగ్,భూక్య బిక్షపతి,ధరావత్ పాండ్యా,జయరాం గుగులోత్ అమృ,వాగీయ,పాప్ సింగ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో డాక్టర్స్ కు ఘన సన్మానం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ గౌతమ్ రెడ్డి మరియు అనూష రెడ్డి లను ఘనంగా సన్మానించడం జరిగింది. స్థానిక సంజీవిని ఆసుపత్రి జనగామ నందు క్లబ్ అధ్యక్షుడు బండ బిక్షపతి అధ్యక్షతన డాక్టర్ గౌతమ్ రెడ్డి చే (బిఎండి) బోన్ మినరల్ డెన్సిటీ పరీక్షలు 100 మందికి ఉచితంగా నిర్వహించి అలాగే ఉచిత మధుమేహ వ్యాధి శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే నిత్యం నడక తప్పనిసరి అందుకోసం గాను ప్రతిరోజు ఆరోగ్యంగా ఉండడానికి అందరూ ప్రయత్నం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కామని వెంకటప్రసాద్,కోశాధికారి దాసరి సుమన్,పూర్వ రీజియన్ చైర్మన్ శ్రీరామ్ శ్రీనివాస్,గాదే నర్సింహులు,యాట వెంకటేశ్వర్లు,కామిని శ్రీనివాస్ బాబు,ఎలికట్టే నరేందర్,క్లబ్ సభ్యులు మేడే పూర్ణచందర్,బత్తిని శ్రీశైలం,వేణుగోపాల్ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కోసం భవన నిర్మాణానికి శంకుస్థాపన

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు బ్యాంకు కాలనీ వద్ద విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించబోయే భవన నిర్మాణానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి శంకుస్థాపన చేశారు. జనవరి 28న జరిగిన టీజీఎస్ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ 11వ రాష్ట్ర మహాసభలో ముఖ్య అతిథిగా హాజరైన మల్‌రెడ్డి రాంరెడ్డి, ఉద్యోగుల సమస్యలను త్వరలోనే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లోనే స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవతో విశ్రాంత ఉద్యోగుల కోసం కార్యాలయం ఏర్పాటు చేయిస్తున్నందుకు విశ్రాంత ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులు, పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### -6 కోట్ల 7 లక్షల నిధులతో అభివృద్ధి పనులు

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: తుర్క యాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడా, ఇంజాపూర్, తొర్రూర్, మునుగనూర్ గ్రామాల్లో మంగళవారం సుమారు 6 కోట్ల 7 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర్ చారి, తుర్కయంజాల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కౌన్సిలర్లు కుశిక ఐలయ్య, ధనరాజ్ గౌడ్, ముత్యాల రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హాతీరామ్ బాలాజీ 596వ జయంతి వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూలై 1హైదరాబాద్ బంజారా భవన్ కలియుగ దైవం శ్రీ శ్రీ హాథిరామ్ బాలాజీ 596వ జయంతి వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ బంజారా ప్రవచనకర్త ఎస్పి నాయక్ మహారాజు ముఖ్య అతిథి భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చ్ వనపర్తి జిల్లా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి తో పాచికలాడి ఆ భగవంతునికే ఓడించి పరమ భక్తుడై తిరుమల తిరుపతి దేవస్థానానికి మొదటి పూజారైన హాథిరాం బావాజీ గారి చరిత్ర రమణీయం అన్నారు ఆ మహనీయుని చరిత్ర తెలుసుకొని బంజారా ప్రజలు ప్రతి ఒక్కరూ ఆషాడ మాసంలో తన జన్మదిన సందర్భంగా ప్రతి తండాల్లో వారి వారి ఇంటి ముందు కొత్త దహన్యాలతో నైవేద్యం వండి సమర్పిస్తారు ఆ మహనీయుని గొప్ప చరిత్రను అందరు తెలుసుకుని పదిమందికి చెప్పాలంటూ కొనియాడారు,కార్యక్రమంలో పాల్గొన్న ధరావత్ తిరుపతి నాయక్ ఇటుక బట్టి ఈరన్న ఆంగోతు రాజు నాయక్ రూప్ సింగ్ నాయక్ ఆంధ్ర రాజునాయక్ నారాయణపేట రాజ్ కుమార్ ముఖ్య అతిథులు పాల్గొన్నారు




## ఇందిరా పార్కు వద్ద యాదవ్ జేఏసీ ఆధ్వర్యంలో యాదవుల సత్యాగ్రహ దీక్ష

మన సాక్షి గొంతుక జూలై 1 మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి యాదవులకు మంత్రివర్గంలో వెంటనే స్థానం కల్పించాలి యాదవుల జన దామాషా ప్రకారం నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలిరెండో దశ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలియాదవ కార్పొరేషన్ కు 10వేల కోట్ల రూపాయలు కేటాయించాలిస్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేయాలి యాదవుల సత్యాగ్రహ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు చింతల రవీందర్ యాదవ్ ఉద్య ఫౌండర్ ప్రెసిడెంట్ మాజీ కార్పొరేటర్ మేక లలిత యాదవ్ మేకల రాములు యాదవ్ ఐలబోయిన రమేష్ యాదవ్ ఎడ్ల హరిబాబు యాదవ్ మేకల కృష్ణ యాదవ్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పరిగెల నాగేశ్వర యాదవ్ కురుకుల నాగభూషణం యాదవ్ అరిగేలా నాగేశ్వర్ యాదవ్ బడుగుల నాగార్జున యాదవ్ వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులచే సమావేశం



ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి గారి అధ్యక్షతన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో %వీజూ% ఈ విద్యా సంవత్సరం యొక్క అకాడమిక్ క్యాలెండర్ విశేషాలు బడిబాట ద్వారా వివిధ పాఠశాలలో చేరిన విద్యార్థుల వివరాలు మధ్యాహ్నం భోజనం పథకం పనితీరు యూడైస్ ఎఫ్ ఆర్ ఎస్ ,వివిధ అంశాలపై మాట్లాడడం జరిగింది ఇట్టి సమావేశంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రవీందర్ , సుధాకర్, వినీల, ప్రభాకర్ రెడ్డి, ఎంఆర్పి సిబ్బంది సిఆర్పిలు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన కిసాన్ మోర్చా నాయకులు



మన సాక్షి గొంతుక/మల్యాల జిల్లా కిషాన్ మోర్చ ఆదేశాల మెరకు మల్యాల మండల కిషాన్ మోర్చ ఆధ్వర్యంలో బీజేపీ 11 సంవత్సరాల శుబిక్ష పాలన చేసిన సందర్బంగా ముత్యంపేట లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో కిసాన్ మోర్చ నాయకులు సామ మహిపాల్ రెడ్డి, పొనగంటి రమేష్, కట్క%శీ% లత, పన్నాటి మల్లేశం, గుర్రం శ్రీధర్ గౌడ్, పొనగంటి గౌతమ్ రాజ్, మంచాల చంద్ర శేఖర్, వేముల మణికంఠ, పొనగంటి సృజన్. పాల్గొన్నారు.